# పోరాటాల చరిత్ర నాది..

# పైరవీల చరిత్ర నీది




## సీఎల్పీ నేత భట్టి విక్రమార్కకు జెడ్పీ చైర్మన్ కమల్‌రాజు వార్నింగ్

- నీ ఓటమి ఖాయమైంది..గుర్తుంచుకో..
- మధిరలో నీకు జనాదరణ లేక యాంకర్లతో ప్రచారం చేసుకుంటున్నావ్
- నీ హత్యా రాజకీయాలను నియోజకవర్గ ప్రజలు అసహ్యించుకుంటున్నారు..
- పసలేని విమర్శలు చేసి పలుచన కావొద్దని భట్టికి హితవు

ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్

'పోరాటాల చరిత్ర నాది.. పైరవీల చరిత్ర నీది.. ఏ పోరాటం ఎక్కడ, ఎప్పుడు, ఎందుకు చేశావో చెప్పు.. మధిర నియోజకవర్గాన్ని నువ్వొక్కడివే అభివృద్ధి చేశానని రాష్ట్రం అంతా గొప్పలు చెపుతున్నావ్.. నీకంటే ముందు జిల్లా తొలి మంత్రి శీలం సిద్ధారెడ్డి, మూడు సార్లు శాసనసభ ప్రతిపక్ష నేతగా పనిచేసిన కా.బోడెపూడి వెంకటేశ్వరరావు, కట్టా వెంకటనర్సయ్య, కొండబాల కోటేశ్వరరావు లాంటి ఎందరో మహానుభావులు మధిర నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశారన్న వాస్తవాన్ని గుర్తించు..వారికి అభివృద్ధి రాజకీయాలు, నీవి అరాచకం, అక్రమం, అబద్ధపు రాజకీయాలు..నీకు ఓటమి భయం పట్టుకుంది.. అందుకే యాంకర్లతో బాగా పొగిడిరచుకుంటున్నావు..'అని సీఎల్పీ నేత, మధిర నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి భట్టి



విక్రమార్కపై బీఆర్ఎస్ మధిర అభ్యర్థి లింగాల కమల్‌రాజు ఫైర్ అయ్యారు. ఈ మేరకు ఆదివారం లింగాల కమల్‌రాజు ఓ వీడియోను విడుదల చేశారు. అందులో ఆయన మాట్లాడిన వివరాలు ఇలా ఉన్నాయి... విజ్ఞుల్కైన మధిర నియోజకవర్గ ప్రజలకు ముందుగా నా నమస్కారం అంటూ ప్రారంభించిన బీఆర్ఎస్ అభ్యర్థి కమల్‌రాజు భట్టి విక్రమార్క చేస్తున్న విమర్శలు అన్నీ పసలేనివనీ, నియోజకవర్గంపై పట్టు కోల్పోయి మాట్లాడుతున్నాడని మాట్లాడారు. నిన్ననే మన నియోజకవర్గ చుట్టం వచ్చాడని ఎద్దేవాచేశారు. ఎవరైనా చుట్టాలు వచ్చినప్పుడు ఉత్తచేతులతో రాకుండా ఏదో ఒకటి తీసుకురావడం మన సాంప్రదాయం.. అలాగే మన రాజకీయ చుట్టం భట్టి విక్రమార్క వచ్చే టప్పుడు కొన్ని అబద్దాలు, మరికొన్ని అవాస్తవాలు, అహంకారంతో వచ్చారని ఎద్దేవా చేశారు. నేనెందుకు ఈ మాటలు అంటున్నానంటే వారు మాట్లాడిన ఈ మాటలను బట్టి వారే మధిర నియోజకవర్గాన్ని రాష్ట్రస్థాయిలో ఇనుమడిరపచేసినట్టు, అభివృద్ధి చేసినట్టు చెప్పుకుంటున్నారని అన్నారు. వారికి తెలియంది చాలా ఉందన్నారు. మీ కంటే ముందు ఈ నియోజకవర్గానికి ఎమ్మెల్యేలుగా ప్రాతినిధ్యం వహించిన అనేక మంది మహానుభావులు మధిర అభివృద్ధికి కృషి చేశారని గుర్తుచేశారు. వారిలో ప్రధానంగా జిల్లాలో తొలి మంత్రి పదవి చేపట్టిన శీలం సిద్ధారెడ్డి మధిరకు ప్రాతినిధ్యం వహించిన వారేనని గుర్తుచేశారు. శాసనసభలో కమ్యూనిస్టు దిగ్గజ నాయకుడు బోడేపూడి వెంకటేశ్వరరావు ఎమ్మెల్యేంగా, ప్రతిపక్ష నేతగా ఎన్టీఆర్, చంద్రబాబు, కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రతిపక్ష నాయకునిగా తనద్కైన శ్కెలిలో నియోజకవర్గంలోని ప్రతీ సమస్యను శాసనసభలో వివరించి, సమస్యల పరిష్కారానికి కృషిచేసి ఎమ్మెల్యే పదవిని, ప్రతిపక్ష నాయకుని పాత్రను ఇనుమడిరపజేశారు. ఈ తర్వాత శాసన సభ్యునిగా చేసిన కా.కట్టా వెంకటనర్సయ్య, కొండబాల కోటేశ్వరరావు హత్యారాజకీయాలకు, అరాచకాలకు తావు లేకుండా చిరస్మరణీయమైన పాలన అందించారని గుర్తుచేశారు. ఇలాంటివన్నీ భట్టి విక్రమార్క విస్మరించారని ఆరోపించారు. తానే ఓ గొప్ప నాయకుడని గొప్పలు చెప్పుకుంటూ ఈ నియోజకవర్గాన్ని రాష్ట్రం అంతా వివరించానని చెప్పుకుంటున్నారని అన్నారు. పథకాల గురించి మాట్లాడుతూ..కేసీఆర్ తెలంగాణ రాష్ట్ర సాధన తరువాతనే రైతుబంధు అనే పథకం భారత దేశ చరిత్రలో ఏ నాడూ వినని పథకాన్ని కేసీఆర్ అమలు చేస్తున్నారని గుర్తుంచుకోవాలన్నారు. పోరాటం అనే పదానికి అర్థం తెలియని వ్యక్తి భట్టివిక్రమార్క..అలాంటి వ్యక్తి తాను పోరాటం చేస్తేనే దళితబంధు వచ్చిందని చెప్పడం సిగ్గుచేటన్నారు.



### పోరాటాల చరిత్ర నాది..కేసులు పెట్టిన చరిత్ర నీది..

ఆయన డిప్యూటీ స్పీకర్‌గా ఉన్న సమయంలో సమస్యలపై దరఖాస్తులు ఇవ్వడానికి వచ్చిన వారిపైనే కేసులు పెట్టిన చరిత్ర భట్టివిక్రమార్కదేనన్నారు. పోరాటం ఎక్కడ చేశావ్.. ఏ పోరాటం చేశావ్..? అని ప్రశ్నించారు. పోరాటాల చరిత్ర లోనుండి వచ్చిన జీవితం నాది. ఆ విషయం ఈ నియోజకవర్గ ప్రజలందరికీ తెలుసు. అధికారంలో ఉన్నప్పుడు చేయలేనది, నువ్వు పోరాటం చేస్తే దళతబంధు వచ్చిందని చెప్పడం ఎంత పచ్చి అబద్ధమని అన్నారు. దళితబంధు అనే పదాన్ని దేశంలో మొట్టమొదటి సారి పలికింది సీఎం కేసీఆర్ మాత్రమేనని కమల్‌రాజు గుర్తుచేశారు. బృహత్తర పథకాలను తీసుకొచ్చిన మహనీయుడు కేసీఆర్ అన్నారు. తనకు నియోజకవర్గంలో సరిహద్దులు తెలియవని చెపుతున్న భట్టి విక్రమార్క తాను 1995లోనే మండల పరిషత్ అధ్యక్షునిగా పనిచేశానన్న వాస్తవాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఆ నాడు రాజకీయంగా మీ స్థాయి ఏంటో, ఆ నాడు మీరు ఏ పదవిలో ఉన్నారో ఒక్కసారి తెలుసుకోండి. అహంకారంతో, డబ్బులున్నాయన్న అహంతో, తనకు తానే గొప్పనాయకుడని, రాష్ట్రంలో తాను ఒక తురుంఖాన్ అని చెప్పుకుంటున్న భట్టి విక్రమార్కకు ప్రచారంలో యాంకర్లను తెచ్చి ఎందుకు ప్రచారం చేసుకుంటున్నారో చెప్పాలని ప్రశ్నించారు. స్టార్ క్యాంపెయినర్‌గా గతంలో విజయశాంతిని తెచ్చుకున్నారని గుర్తుచేశారు. తాజాగా కూడా భట్టి విక్రమార్క తన ప్రచారానికి జనాలు రాకపోవడంతో యాంకర్లను తెచ్చుకున్నారని ఎద్దేవా చేశారు. నిజంగా నువ్ తురుంఖాన్‌వైతే నీ స్టార్ క్యాంపెయిన్‌రని చెప్పుకుంటూ గొప్పలు చెప్పించుకునేందుకు యాంకర్లను తెచ్చుకుని పొగిడిరచు కుంటున్నావని, అందుకు ప్రజలు అసహ్యించుకుంటున్నారని అన్నారు. వాస్తవాలను గుర్తించు. మా ముఖ్యమంత్రి కేసీఆర్ కరోనా సమయంలోనూ కల్లాల్లో ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశిస్తే నేను కరోనా సమయంలోనూ రైతుల వద్దకు వెళ్లి కల్లాల్లో కొబ్బరికాయ కొట్టి కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే దాన్ని కూడా విమర్శించావని మండిపడ్డారు. రైతుల ధాన్యం ప్రతీ గింజా కూడా కొనుగోలు చేసిన ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. ఎవరైనా అభిమానంతో శుభకార్యాలకు పిలిస్తే నేను వెళితే అదికూడా తట్టుకోలేక పోతున్నావ్, నీకు ప్రజలు చెక్‌పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయని లింగాల కమల్‌రాజు విమర్శించారు.